అభివృద్ధికి చిరునామా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్రంలో అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిరునామా అయితే అవినీతికి కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు అని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస రావు అన్నారు. 45వ డివిజన్ 135వ వార్డ్ సచి వాలయం పరిధిలో ఆయన నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక కార్పొరేటర్ మైలవ రపు మాధురీ లావణ్యతో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వ హించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గడప గడ పకూ వెళ్లి ఆ కుటుంబానికి అందుతున్న పథకాల గురించి వివరిస్తూ.. వాటికి సంబంధించిన వివ రాలతో కూడిన బ్రోచర్‌ను అందజేశారు.

నగర అభివృద్ధిని టీడీపీ గాలికి వదిలేసింది

గతంలో తెలుగుదేశం నాయకులు నగర అభివృ ద్ధిని పూర్తిగా గాలికి వదిలేశారని, అందినకాడికి దోచుకోవడం..దాచుకోవడమే పనిగా పెట్టు కున్నారని వెలంపల్లి పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి అంటే ఏమిటో ప్రజలకు తెలిసిం దన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు విద్యాధరపురంలో కార్మిక శాఖకు చెందిన స్థలం లో క్రీడా స్టేడియం నిర్మించేందుకు ఆ భూమిని నగరపాలక సంస్థకు బదలాయించడమే కాకుం డా రూ.2 కోట్లు మంజూరు చేయించానని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిధుల కేటాయింపు లేకుండానే స్టేడియం నిర్మా ణానికి శంకుస్థాపన చేసిన ఘనుడు చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఆ స్థలాన్ని అభివృద్ధి చేశామ ని, త్వరలో రూ.8 కోట్లతో స్టేడియం నిర్మించేం దుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. అలాగే కృష్ణలంకలో దశాబ్దాలుగా నెలకొన్న రిటై నింగ్ వాల్ నిర్మాణాన్ని జగనన్న ప్రభుత్వంలో కోట్లాది రూపాయలతో నిర్మించి, స్థానికులను ముంపు సమస్య నుంచి బయట పడేశామన్నారు. ఈ విధంగా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేకే చంద్రబాబు తమ ప్రభుత్వంపై బురద చల్లుడు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కార్యక్ర మంలో కార్పొరేటర్లు మైలవరపు మాధురీ లావ ణ్య, మైలవరపు రత్నకుమారి, బాపతి కోటిరెడ్డి, స్థానిక మాజీ కార్పొరేటర్ బట్టిపాటి సం ధ్యారాణి, నాయకులు మైలవరపు కృష్ణ, ఎల్.కృ ష్ణారెడ్డి, ముత్తా వాసు, ముత్యాల రాంబాబు, దుర్గారావు, మల్లేశ్వరరెడ్డి, ప్రసాద్, నారాయణ, వెంకట్రావు, సత్తెయ్య, రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, కృష్ణ, కోటేశ్వరరావు, శ్రీదేవి, కోటేశ్వరి, లక్ష్మి, లక్ష్మణ్, రామయ్య, రాంబాబు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ భాగ్యలక్ష్మి

నూతన సంవత్సర శుభాకాంక్షలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): నగర ప్రజలకు మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ వుండ్కర్ ఒక ప్రకటనలో నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపారు. నగరాభివృద్ధికి సం పూర్ణ సహాయ సహకారాలను అందిస్తున్న ప్రతి పౌరుడికి మేయర్ భాగ్యలక్ష్మి అభినందనలు తెలి పారు. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని కొత్త ఏడాదిలో తగిన ప్రణాళికలతో మౌలిక వసతుల కల్పన కార్యక్రమాలను రూపొందించుకుని నూతన సంవత్సరంలో అందరూ సుఖసంతోషాలు, మానసిక ఉల్లాసంతో గడపాలని ఆమె ఆకాంక్షిస్తూ 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాగా విజయవాడ నగరాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ పరిశుభ్రత, ఇతర విభాగాలలో జాతీయ స్థాయి అవా ర్డ్‌లు సాధించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ వుండ్కర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

వీరాంజనేయస్వామికి చందన అలంకారం



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): పాలప్రాజెక్టు సమీపం లోని హనుమత్ దీక్షా పీఠం లో అభయ వీరాంజనేయ స్వామికి శనివారం పంచా మృత అభిషేకాలు నిర్వహించి చందనంతో అలంకరించారు. అనం తరం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో హోమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పీఠానికి తరలివచ్చారు.

అర్జునరావు జీవిత విశేషాలను పాఠ్యాంశంగా చేర్చాలి


అర్జునరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): దేశ స్వాతం త్ర్య పోరాటంలోనూ, సంస్కరణ ఉద్యమంలో మహాత్మా గాంధీ తర్వాతి స్థానం సంపాదించిన రావూరి అర్జునరావు, మనోరమ దంపతుల జీవిత విశేషాలను రేపటి తరం కోసం పాఠ్యాం శంగా ప్రవేశపెట్టాలని పలువురు వక్తలు సూచిం చారు. ఇటీవల మరణించిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు నాస్తికులు, సంఘసంస్కర్త రావూరి అర్జునరావు సంస్మరణసభ సర్వోదయ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సమరయో ధుల భవనంలో జరిగింది. ఈ సభలో జిల్లా కలె క్టర్ ఎస్ ఢిల్లీరావు పాల్గొని అర్జునరావు చిత్రపటా నికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతాలు, ఆశయాలకు కట్టుబడి ఉన్నారని, గోరా కుటుంబం కేవలం మాటలకే పరిమితం కాకుండా జీవితంలో ఆచరించి అంద రికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ తొలి రోజుల్లో జరిగిన కులాంతర, మతాంతర వివాహం అర్జునరావు మనోరమ దం పతులదేనన్నారు. సర్వోదయ ట్రస్టు అధ్యక్షుడు జీవీ మోహన్ ప్రసాద్ అధ్యక్షత వహించగా కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు, సాధిక్ మాట్లాడుతూ అర్జునరావు జీవిత విశేషాలను పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షుడు మట్టా జయకర్, సర్వోదయ ట్రస్ట్ ప్రతినిధులు మలినేని నారాయణ ప్రసాద్, కొత్త విజయ్ కుమార్, నియంత, చూనావ్, ఎం అరుణకుమార్ పాల్గొన్నారు.

సచివాలయంలో నూతన సంవత్సర వేడుకలు

భవానీపురం(విజయవాడపశ్చిమ): నూతన సం వత్సరాన్ని పురస్కరించుకుని 47వ డివిజన్ పరిధిలోని 147వ వార్డ్ సచివాలయంలో శని వారం వేడుకలు నిర్వహించారు. ఈ సచివాల యానికి కన్వీనర్లుగా నూతనంగా నియమితులైన దేరంగుల రమణ, మద్దిరాల కమలాకర్, ఇలిపిల్లి విజయలక్ష్మి పరిచయ కార్యక్రమంలో భాగంగా సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లతో కలిసి కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శుభాకం క్షలు తెలుపుకున్నారు.

ఉరకలేసిన ఉత్సాహంతో న్యూ ఇయర్ వేడుకలు


కళాకారులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా

భవానీపురం(విజయవాడపశ్చిమ): ఉరకలేసిన ఉత్సాహంతో 2022 సంవత్స రానికి వీడ్కోలు చెబుతూ 2023 సంవత్సరానికి స్వాగతం పలికారు పర్యాటక ప్రియులు. ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో భవానీపు రంలోని హరిత బెరంపార్క్‌లో శనివారం రాత్రి ఏర్పాటు చేసిన న్యూ ఇయర్ వేడుకలతో జోష్ నెలకొంది. ఈ వేడుకలను సాంస్కృతిక, పర్యాటక శాఖ మం త్రి ఆర్కే రోజా, పర్యాటక శాఖ సీఈఓ, ఎండీ కన్నబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేదికపై కళాకారులతో మంత్రి రోజా డ్యాన్స్ చేసి అందరినీ ఉత్సాహ పరిచారు. ప్రజల మధ్య ఇటువంటి వేడుకలు జరుపుకోవడం ఆనం దంగా ఉందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. టూరిజం తరఫున తొలిసారిగా ఇక్కడ న్యూ ఇయర్ వేడుక లను ఏర్పాటు చేశామని, ఇకపై ప్రతి పండగకు కృష్ణానదీ తీరాన బెరంపా ర్క్‌లో సంబరాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పర్యాటక శాఖ డిప్యూటీ సీఈఓ రాముడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మల్‌రెడ్డి, గోవిందరావు, బల రామిరెడ్డి, హోటల్స్ జీఎం హరినాథ్, రెలిజియస్ టూరిజం స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, డీవీఎం సీహెచ్ శ్రీనివాస్, భవానీ ఐలాండ్, బెరంపార్క్ మేనేజర్లు సుధీర్, సత్యారావు, బోటింగ్ మేనేజర్ మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

తిరుమల నిత్యాన్నదానానికి కూరగాయలు వితరణ


కూరగాయల లారీని జెండా ఊపి ప్రారంభిస్తున్న లక్ష్మణస్వామి, వీరవెంకయ్య

లబ్బీపేట(విజయవాడతూర్పు): ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి నిత్యాన్నదానం లో కృష్ణాజిల్లా లారీ ఓనర్స్ సం ఘం భాగస్వాములు కావడం తమ పూర్వ జన్మ సుకృతమని అసోసియేషన్ అధ్యక్షుడు తుమ్మల లక్ష్మణస్వామి అన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని లారీ యజమానుల సంఘం కార్యాలయం నుంచి సామాజికవేత్త మండవ కుటుం బరావు ఆధ్వర్యంలో తిరుమలకు 10 టన్నుల కూరగాయలను శనివారం పం పించారు. కూరగాయల లారీని సంఘం అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల లక్ష్మణ స్వామి, కార్యదర్శి గోపిశెట్టి వీర వెంకయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా తిరుమలకు ముక్కోటి ఏకాదశి రోజుల తమ సంఘం ఆధ్వర్యంలో కూరగాయల పంపుతున్నామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు మద్ది వెంకటకృష్ణారెడ్డి, కోనేరు నాగేశ్వరరావు, కార్యదర్శులు ఆళ్ల వెంకటేశ్వరరావు, వత్సవాయి కృష్ణంరాజు, కోశాధికారి పాలడుగు నగేష్, సంఘ కోఆపరేటివ్ స్టోర్స్ ఉపాధ్యక్షులు కోడే సాంబశివరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు


కేక్‌ను కట్ చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): భవానీపురంలోని ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ కార్యాల యంలో నూతన సంవత్సర వేడు కలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివారావు, ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లాతో కలిసి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి న్యూ ఇయర్ కేక్‌ను శనివారం కట్ చేశారు. కార్పొ రేటర్లు, పార్టీ నాయకులు, వైఎస్సార్‌అభిమానులకు స్వీట్లు పంచి కేక్ తినిపిం చారు. నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ముక్కోటికి ఆలయాలు సంసిద్ధం


చలువ పందిళ్లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు

విజయవాడ కల్చరల్: 2023 జనవరి రెండో తేదీన ముక్కోటి ఏకా దశి సందర్భంగా నగరంలోని పలు ఆల యాల నిర్వాహకులు ఏర్పాట్ల ను పూర్తి చేశారు. నూ తన సంవ త్సర వేడుకల సంద ర్భంగా పున్నమ్మతో టలోని టీటీడీ కల్యాణ మండపంలో కొలువైఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు క్యూలు ఏర్పాటు చేశారు. అంతరాలయ పూజలు అనంతరం ఉదయం ఐదు గంట లకు దర్శనం ప్రారంభమవుతుందని టీటీడీ అధికారులు వెంకటయ్య, రామ చంద్రరావు తెలిపారు. భక్తులు కోవిడ్ నిబంధనలు కారణంగా మాస్క్ ధరించి రావాలని సూచించారు.

వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో..

లబ్బీపేట వెంటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనం ద్వారా వెంకటేశ్వరుని దర్శించుకోవాలని కోరారు. పైడియ్య వీధిలోని ఎంట్రెన్స్ ద్వారానే రావాలని సూచించారు. దేవాలయ ట్రస్టీబోర్డ్ చైర్మన్ మాగంటి సుబ్రహ్మణ్యం, మేనేజర్ శర్మ భక్తు లకు ఏమాత్రం అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): విద్యార్థిని అదృశ్యమైన ఘటనపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు కొత్తపేట శ్రీనివాసమహల్ కొండ ప్రాంతానికి చెందిన చిన్న లక్ష్మీ తన ఇద్దరు పిల్లలతో కలిసి తల్లి కాకాని దుర్గ ఇంట్లో నివాసం ఉంటున్నారు. లక్ష్మీ ఏలూరు రోడ్డులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పని చేస్తుంటుంది. లక్ష్మీ కుమార్తె చిన్ని పరి శుద్ధం గాంధీజీలో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతోంది. రెండు రోజుల కిందట పరిశుద్ధం బయటకు వెళ్లివస్తానని చెప్పి వెళ్లింది. రాత్రి ఇంటికి తిరిగి వచ్చిన లక్ష్మీ పరిశుద్ధం కనిపించకపోవడంతో ఆరా తీయగా బయటకు వెళ్లిందని చెప్పారు. పరిశుద్ధం ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెం దిన విద్యార్థిని అమ్మమ్మ కాకాని దుర్గ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

భక్తిశ్రద్ధలతో గాయత్రి హోమం


హోమం నిర్వహిస్తున్న భక్తులు

పూర్ణానందంపేట(విజయవాడ పశ్చిమ): విశ్వ గాయత్రి ఫౌం డేషన్ ఆధ్వర్యంలో గాయత్రి హోమాన్ని శనివారం భక్తిశ్రద్ధ లతో నిర్వహించారు. ఆర్‌ఆర్‌పే టలోని సాయిబాబా మందిరం లో నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు రమాదేవి, విజయలక్ష్మి, రాయుడు, ముత్యాలరావు పాల్గొన్నారు.

విద్యారంగానికి పెద్ద పీట


ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న అప్పాజీరావు

వన్‌టౌన్(విజయవాడప శ్చిమ): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్యారంగా నికి పెద్ద పీట వేసి విద్యా ర్థుల అభ్యున్నతికి పాటు పడుతోందని 53వ డివి జన్ కార్పొరేటర్ మహా దేవు అప్పాజీరావు అన్నారు. పాతబస్తీలోని హిందూహైస్కూల్‌లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. పాఠశాల హెచ్‌ఎం కంచర్ల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు జే. ఆనంద్ కుమార్, చిట్టా రాజశేఖర్, తెలుగు ఉపాధ్యాయుని కోమాండూరి కృష్ణ పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి హైస్కూల్‌లో..

అన్నపూర్ణాదేవి నగరపాలకసంస్థ హైస్కూల్లో 51వ డివిజన్ కార్పొరేటర్ మరు పిళ్ల రాజేష్ విద్యార్థులకు శనివారం ట్యాబ్‌లను పంపిణీచేశారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను వైఎ స్సార్ సీపీ ప్రభుత్వం తీర్చిదిద్దుతోందన్నారు.

పాతబస్తీలో కొత్త సంవత్సరం హంగామా


పూలు కొనుగోలు చేస్తున్న యువకుడు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): నూతన సంవత్స రాన్ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం వన్ టౌన్‌లో మార్కెట్లు కళకళ లాడాయి. కొత్త సంవ త్సరం తొలి రోజున శుభా కాంక్షలు ఇచ్చిపుచ్చుకో వడం ఆనవాయితీ. ఆ క్రమంలో వన్‌టౌన్‌లోని అన్ని వర్గాల ప్రజలు కొత్త సంవత్సర ఆగమనాన్ని ఘనంగా జరుపుకునేందుకు సమయత్తమయ్యారు.

దుకాణాల కిటకిట

నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసేందుకు గ్రీటింగ్స్‌ను, పెద్దలను కలిసి అందజేయడానికి పండ్లు, చిన్నారులకు ఇవ్వడానికి గిఫ్ట్ ఆర్టికల్స్, పూలను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు. ఆయా దుకాణాలన్ని కిట కిటలాడుతూ కనిపించాయి. ప్రధానంగా వన్‌టౌన్ మెయిన్‌రోడ్డులో దుకాణాలన్నీ వినియోగదారులతో శనివారం నుంచి కళకళలాడుతూ కనిపించాయి.

ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలు


'వండర్ మదర్ విత్ తండర్ కిడ్' కార్యక్రమంలో పిల్లలతో తల్లులు

భవానీపురం(విజయవాడపశ్చిమ): పటమటలోని ఎన్‌ఆర్‌ఐ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్లో శనివారం నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకలు సందడిగా సాగాయి. విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి ఉత్సా హంగా ఆడుతూ పాడుతూ 2022కు వీడ్కోలు చెప్పి 2023 నూతన సంవత్సరానికి స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా 'వండర్ మదర్ విత్ తండర్ కిడ్' అనే కార్యక్రమం లో భాగంగా ర్యాంప్ వాక్, ఫ్రీజింగ్ గేమ్‌తోపాటు వివిధ రకాల ఆటపాటలు, తల్లి, పిల్లలకు భాగస్వామ్యం కల్పిస్తూ నిర్వహించిన కార్యక్రమాలు ఉల్లాసంగా జరి గాయి. కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా చేప్రాల దివ్య ప్రాజెక్ట్ మేనేజర్ (ఆస్ట్రే లియా) మేఘమాల, బోటిక్ జ్యోతి వ్యవహరించారు. తొలుత ఎన్‌ఆర్‌ఐ విద్యా సంస్థల జాయింట్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య వేడుకలను ప్రారంభిస్తూ ఆటపా టలు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయన్నారు. ఈ వేడుకలు పాఠశాల ప్రిన్సి పాల్ లక్ష్మణరావు, వైస్ ప్రిన్సిపాల్ సునీత ఆధ్వర్యంలో జరిగాయి.

సీఐటీయూ మహా సభలను జయప్రదం చేయండి

వించిపేట(విజయవాడపశ్చిమ): 2023 జనవరి 2, 3, 4 తేదీలలో భీమవరం లో జరిగే సీఐటీయూ 16వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని పశ్చి మ నగర ప్రధాన కార్యదర్శి ఈవీ నారాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు కొత్తపేటలోని మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో శనివారం జరి గిన కార్యక్రమంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.











